

## పేద విద్యార్థుల సౌలభ్యం కోసమే గురుకులాలు : మంత్రి

వనపర్తి : రాష్ట్రంలోని పేద విద్యార్థుల సౌలభ్యం కోసమే గురుకులాలను ప్రభుత్వం స్థాపించిందని, వాటికోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించి వారికి ఎన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మైనారిటీ గురుకుల విద్యాసంస్థల ప్రవేశ పరీక్షల బ్రోచరును రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మైనారిటీ విద్యాసంస్థల ఆర్ఎల్ సీ హవీలారాణి, ప్రిన్సిపల్స్ జనార్ధన్ గౌడ్, సౌమ్యలు శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మైనారిటీ గురుకులాల్లో సీట్ల కోసం ధరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కు గురుకులాలు దోహదం చేస్తున్నాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
ఆదివారం 22 జనవరి 2023

## అన్నాసాగర్ సర్పంచ్ సస్పెండ్

మహబూబ్‌నగర్ : నిధుల దుర్వినియోగానికి పాల్పడిన అన్నాసాగర్ గ్రామ సర్పంచ్,పంచాయతీ కార్యదర్శిలు సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట రావు ఒక ప్రకటనలో తెలిపారు.14 లక్షల గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసినందుకు గాను మహబూబ్ నగర్ జిల్లా,భూత్ పూర్ మండలం,అన్నాసాగర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కె.నీలిమను సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అన్నా సాగర్ పూర్వ గ్రామ పంచాయతీ కార్యదర్శి,ప్రస్తుత రంగా రెడ్డి జిల్లా పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస రెడ్డి చేస్తున్నట్లు వారు తెలిపారు. గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవు హెచ్చరించారు. నిధుల వినియోగంలో పూర్తి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# మర్రికుంట బాధితుల నోట్లో మట్టి

- నాడు అనుమతులిచ్చి నేడు నీళ్లలో ముంచారు
- 350 ప్లాట్ల నీట మునక
- పైసా పైసా కూడా పెట్టి ప్లాట్లు కొన్నామని బాధితుల ఆవేదన
- ముంపు వాసులకు న్యాయం చేయాలి
- వనపర్తి జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శి ఎండీ జబ్బార్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వనపర్తి జిల్లా కేంద్రంలో మర్రికుంట ఊర చెరువు ఉంది. అధికారులు చేసిన సర్వే ప్రకారం 16.30 ఎకరాల భూమి శిఖంలో ఉంది. భూమిలో గ్రామపంచాయతీ అనుమతుల ప్రకారం కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు 350 ప్లాట్ లను అమ్మారు. గజానికి 10 వేలు పెట్టి ఖరీదు చేశారు. ముందస్తు సమాచారం లేకుండా ఇప్పుడు మర్రికుంట చెరువును మిషన్ కాకతీయలో భాగంగా మరమ్మతులు చేస్తున్నారు. కట్ట ఎత్తును పెంచు తున్నారు. కట్టమరమ్మతు పనులు వేగంగా జరుగు తున్నాయి. కట్ట పూర్తి చేసి అందులోకి నీళ్లు చేరితే 350 ప్లాట్లతోపాటు పదుల సంఖ్యలో ఇండ్లలోకి నీళ్లు వస్తాయి.కొంతమంది బినామీ రియల్ ఎస్టేట్ వ్యాపారులు మర్రికుంటలో అక్రమంగా ప్లాట్లు చేసి అమ్మడం వల్లనే బాధితులు నష్టపోతున్నారు. ఎఫ్‌టీఎల్ లెవెల్‌లో ఉందని తెలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారులు అమ్ముతుంటే అధికారులు ఎందుకు అనుమతులు ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు. మర్రికుంట చెరువు వెనకాల ఉన్న రెండు ఎకరాల సాగుభూమి సైతం అన్యాక్రాంతం అయ్యింది. తిరుమలనాథ స్వామి దేవాలయానికి చెందిన ఈ భూమిని కొంతమంది హనుమాన్ దేవాలయాన్ని కట్టి మిగతా భూమిని కబ్జా చేసుకుంటున్నారు. వనపర్తి సంస్థానాధీశులు గతంలో ఈ భూమిని తిరుమలనాథ దేవాలయానికి అప్పగించారు.ఎండోమెంట్ పరిధిలో ఉన్నాయి భూమిని రాజకీయ నాయకుల అండతో అక్రమాలకు పాల్పడ్డారనీ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. చెరువులో మరమ్మతులు చేస్తున్న అధికారులు బాధితులకు పరిహారం ఇచ్చే విషయంలో స్పందించడం లేదు. వెంచర్ కోసం అనుమతులు ఇచ్చిన వారిపై ఏమాత్రం చర్యలు తీసుకోకుండా బాధితులకు అన్యాయం చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. కట్ట పెంచిన తర్వాత నీళ్ల వెళ్ళడానికి ఏర్పాటుచేసిన తూము విషయములోనూ సందేహాలు ఉన్నాయి. కట్ట చిన్నగా ఉన్నప్పుడే నెలల తరబడి నీళ్ల వచ్చి రాకపోకలకు ఇబ్బందిగా ఉండేది. కట్ట పెంచి నీటి సామర్థ్యాన్ని పెంచితే నెలల తరబడి వచ్చే వరదలకు పట్టణవాసులు ఇబ్బందులు పడాల్సిందే. వనపర్తి పట్టణ సమీపంలో మర్రికుంట తాళ్లచెరువు సైతం ఉన్నాయి. ఇక్కడ కబ్జాలకు పాల్పడ్డారని విమర్శలు వస్తున్నాయి. మంత్రి నిరంజన్ రెడ్డి కల్పించుకొని బాధితులకు న్యాయం చేయాలని ప్రజాసంఘాలు నాయకులు కోరారు.



రెక్కల కష్టం చేసి పైసా పైసా కూడ పెట్టి లక్షలు పెట్టి ఆవాసం మరికుంటలో ఇండ్ల స్థలాలు కొనుగోలు చేశారు. ఇప్పటికే కొంతమంది ఇండ్లు నిర్మించుకోగా మరికొంతమంది పనులు మొదలుపెట్టారు. నాడు గ్రామపంచాయతీ ఈవోలు అనుమతులు ఇవ్వగా నేడు మిషన్ కాకతీయ ఆధ్వర్యంలో చెరువులను మరమ్మతు చేస్తున్నారు.నాడు అనుమతులు ఇచ్చిన అధికారులే నేడు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఇండ్లస్థలాలున్నాయని అధికారులు బాధితులకు నోటీసులు ఇచ్చారు. ఇప్పటికే కొంతమంది ఇండ్లను కూల్చి వేశారు. కట్టను ఎత్తు పెంచుతుండడంతో 375 ఇండ్లకు పైగా నీటిలో మునిగిపోయే అవకాశాలు ఉన్నాయని బాధితులు లబోదిబోమంటున్నారు. నీటిలో మునిగిపోతున్న బాధితులకు న్యాయం చేయాలని ప్రజా సంఘాలు కోరారు.



### నష్టపోతున్నాం ఆదుకోవాలి



నాలుగు లక్షలు పెట్టి ప్లాట్ ను కొనుగోలు చేసి పది లక్షలతో ఇంటి నిర్మాణాన్ని చేశాను. ఇల్లు పూర్తయ్య దశలో ఎఫ్‌టిఎల్ లేవల్లో ఉందని కూల్చివేశారు. మాకు పరిహారం ఇవ్వకుండా కూల్చి అన్యాయం చేయొద్దు. స్థానిక మంత్రి కలగజేసుకొని మరో దగ్గర ప్లాట్ ను ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి

నరసింహ, మర్రికుంట బాధితుడు

### బాధితులకు న్యాయం చేయాలి



మర్రికుంటలో 10 గంటలకు గ్రామ పంచాయతీ వారు ఇండ్ల నిర్మాణం కోసం అనుమతులిచ్చారు. రియల్ ఎస్టేట్ వారు అమ్మితే ప్రభుత్వ అధికారులు రిజిస్ట్రేషన్లు ఎలా చేశారు.మంత్రి స్పందించి మర్రి కుంటలో మునిగి పోతున్న నిర్వాసితులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలి.

ఎంపీ జబ్బార్
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వనపర్తి.

## పేద కుటుంబాలకు ఇళ్లస్థలా పట్టాల పంపిణీ



జడ్చర్ల టౌన్ : జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 105 పెద కుటుంబాలకు జీవో నెంబర్ 58 ప్రకారం ఇళ్ల స్థల పట్టాలను డాక్టర్ లక్ష్మారెడ్డి అందజేశారు, పట్టణంలోని పేద కుటుంబాలు, తమ ఇండ్లకు పట్టాలు లేక గుర్తింపు లేక ఇబ్బంది పడుతుండటం చూసి డాక్టర్ లక్ష్మారెడ్డి వారికి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో స్థల పట్టాలను ఇవడం జరిగింది, దీనితో ఆ కుటుంబాలకు గుర్తింపు వస్తుందన్నారు, దీనితో పట్టాలు పొందిన కుటుంబాలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.తాము ఎన్నో ఏండ్ల నుంచి ఇబ్బంది పడుతున్న సమస్యను పరిష్కరించినందుకు వారు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాకు దేవుడితో సమానం అని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో తహసీల్దారు లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ షేక్ మహముద్, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రనిల్ చందర్, జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్, వైస్ చైర్మన్ సారిక రామ్మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నెం గోవర్ధన్ రెడ్డి, మూడ డైరెక్టర్లు శ్రీకాంత్, ప్రీతం మరియు కౌన్సిలర్లు, కోట్ల ప్రశాంత్ రెడ్డి, చైతన్య చౌహన్, లతా, అనిత శ్యాంసుందర్, నందకిషోర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, పట్లోళ్ల నాగిరెడ్డి, ఎండి ఇర్ఫాన్, మతిన్, సిఎల్ ఆర్ సేవా సమితి, అధ్యక్షుడు పర్వత రెడ్డి, మల్లేష్ యాదవ్, ఖానాపూర్ గ్రామ అధ్యక్షుడు బొజ్జ మల్లేష్, విజయ్ రెడ్డి, మున్సిపాలిటీ సాయి, మరియు నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## ' డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు విద్యుత్ సౌకర్యం కల్పించాలి '



మహబూబ్‌నగర్ : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని జిల్లా జడ్పీ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి తెలిపారు. నిర్మాణం పనులపై శనివారం తన చాంబర్లో ఏర్పాటుచేసిన 7 స్థాయి సంఘం సమావేశంలో జెడ్పి చైర్ పర్సన్ గండేడు జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి. నవాబ్ పేట జడ్పీటీసీ రవీందర్ రెడ్డి పలు అంశాలపై చర్చించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఆమె అధికారులకు తెలిపారు.వ్యవసాయ బోరు బావుల కనెక్షన్లను దరఖాస్తు చేసుకున్న రైతులకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలన్నారు. గ్రామాలలో మిషన్ భగీరథ ఇంటర్నల్ పైప్లైన్ లీకేజీ పై దృష్టి పెట్టాలన్నారు. నవాబ్ పేట్ మండలం లోని కారుకొండ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని నవాబ్ పేట జడ్పీటీసీ రవీందర్ రెడ్డి అధికారులతో కోరారు. ఆరూట్‌లో వెళ్లే ప్రజలకు ఇబ్బందిగా మారిందన్నారు. గండేడ్ మండలంలోని రంగారెడ్డిపల్లి బీటీ రోడ్డు ఏడు సంవత్సరాల నుంచి పెండింగ్ ఉందన్నారు. ఈ రోడ్డు వేసే కాంట్రాక్టర్ మార్చి కొత్తవారికి పనులు అప్పగించాలని గండీడ్ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

## నేడు దళిత, గిరిజన ఆత్మగౌరవ దండోరా సభ

మహబూబ్ నగర్ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల కేంద్రంలో ఆదివారం మధ్యాహ్నం 3:00 గంటలకు దళిత, గిరిజన ఆత్మగౌరవ మహాసభ నిర్వహిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి సీజే బెనహర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సభలో రాష్ట్ర కాంగ్రెస్ ఇన్ ఛార్జి మాణిక్ రావు ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నాయకుడు మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రీతంతోపాటు ఇతర సీనియర్ నాయకులు పాల్గొంటున్నట్లు తెలిపారు. దళిత గిరిజన ఆత్మగౌరవ సభలో మహబూబ్ నగర్ జిల్లాలోని ముఖ్య కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని మల్లేపల్లి గ్రామములో మాజీ సర్పంచ్ కావాలి బాల కిష్టమ్మ(54) అకస్మాతుగా మృతి చెందారు. బాల కిష్టమ్మకు బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అంత్యక్రియల ఖర్చుల కోసం బాధిత కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ అశోక్, మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, డిప్యూటీ సర్పంచ్ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ శ్రీశైలం, డీలరు చెన్నారెడ్డి, అల్వాల శ్రీశైలం, ఆవా రాములు, రంగయ్య, రాచమల్ల రామస్వామి, మోటి తిరుపతయ్య, రచమల్ల యాదయ్య, అల్లే శ్రీశైలం, దండు బాలస్వామి, నర్సింలు గౌడ్, కృష్ణారెడ్డి, అల్లే మల్లేష్ , చాంద్ పాషా, ఎడ్ల బాల్ లింగయ్య, నాయకులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన అల్లే సహదేవ్(80) అనారోగ్యంతో మరణించారు..ఈ విషయం బీఆర్ఎస్ యువనేత లిచించోడ్ అభిమన్యు రెడ్డికి తెలియజేయగా వెంటనే స్పందించి అంత్యక్రియలకు ఖర్చుల నిమిత్తం 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన నాయకుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు హన్మగళ్ల నర్సింహులు, అభిమన్యు యువసేన మండల్ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, డైరెక్టర్ అల్లే తిరుపతయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల్ ఉపాధ్యక్షులు రాచమల్ల యాదగిరి, బీఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ మండల్ అధ్యక్షులు బంగారి వెంకటేష్, అభిమన్యు యువసేన ఉపాధ్యక్షులు సున్నపు శ్రీనివాస్, అల్లే శ్రీనివాస్, డిప్యూటీ సర్పంచ్ మైపాల్, లక్ష్మయ్య, చెన్నయ్య, నవీన్, అల్లే రాజు, యువసేన నాయకులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ' పాఠశాలకు ఉపాధ్యాయులను నియామించాలి '



బాలానగర్ : పరీక్షలు దగ్గర పడు తున్న దృష్ట్యా సిలబస్ పూర్తి కాక పోవటంతో విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా చిన్నరేవెల్లి గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ చంద్ర మౌళి జెడ్పిహెచ్ఎస్ స్కూలుకు ఉపాధ్యాయులను పంపాలని శనివారం జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి జిల్లా పరిషత్ సీఈవో జ్యోతి జెడ్పి గౌరవాధ్యక్షురాలు జరుపల కళ్యాణికి రాష్ట్ర గిరిజన నాయకుడు జరుపుల లక్ష్మణ్ నాయక్ ఫిర్యాదు చేసినట్లు వినతిపత్రం సానుకూలంగా స్పందించిన జడ్పీ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి ఉపాధ్యాయులను అదనంగా పంపే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

## రాజాపూర్ దేవాలయాభివృద్ధికి సహకరిస్తా : జీవన్ రెడ్డి

నవతెలంగాణ -బాలానగర్



రాజాపూర్ మండల కేంద్రంలో గల హనుమాన్ దేవాలయ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరి ంచిన మన్నె జీవన్ రెడ్డి (టీటీడీ బోర్డు మెంబర్) శనివారం అన్నారు. రాజాపూర్ మండల ప్రజా ప్రతి కలిసి సన్మానించారు.సన్మానించిన వారిలో రజపూర్ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు బచ్చిరెడ్డి ,మాజీఎంపీపీ నర్సింలు, బీజెపీ మండలాధ్యక్షుడు రామకృష్ణ , వనపర్తి నరహరి, దేవాలయం అధ్యక్షుడు వనపర్తి కృష్ణయ్య , దేవాలయ గుడి సెక్రెటరీ అచ్చయ్య మాజీ ఏఎంసి డైరెక్టర్ వనపర్తి దేవేందర్, నర్సింహ, ఎంజెఆర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మిల్క్ నర్సింహ,బుగ్గన్న పాల్గొన్నారు.

## తెలంగాణ ఆల్ మేవా డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ



మహబూబ్‌నగర్ : తెలంగాణ ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వర్కర్స్ అసోసియేషన్ రూపొందించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లను శనివారం హైదరాబాద్లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆవిష్కరించారు.కార్యక్రమంలో తెలంగాణ ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారుఖ్ హుస్సేన్, ఉపాధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ వహీదాషా, రాష్ట్ర నాయకులు జావేద్ అహ్మద్, హిదాయత్ అలీ, ఆరిఫ్, యూసుఫ్ బిన్ నాసర్ తోపాటు వివిధ జిల్లాల ప్రతినిధులు హబీబ్ అబ్దుల్ రహమాన్, ఎండి. తాహెర్, ఎండి. ఇస్మాయిల్, ఎండి. మొహసిన్, రజియాబేగం తదితరులు పాల్గొన్నారు.

## షాసాబ్ గుట్ట మదర్సాలో మెడికల్ శిబిరం



మహబూబ్ నగర్ :జిల్లా కేంద్రంలోని షాసాబ్ గుట్టలోని మదర్సా దారుల్ ఉలుమ్ అరెబియా లిన్ బనాత్ (బాలికల)లో శనివారం ఆర్బీఎస్ కే ఆధ్వర్యంలో మెడికల్ శిబిరం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధ బాలికలకు వివిధ వైద్య పరీక్షలు చేశారు. బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం గౌసియాబేగం, ఫార్మాసిస్ట్ మమత, దారుల్ ఉలూమ్ మదర్సా డైరెక్టర్ ఖాజా ఫైజొద్దీన్ పాల్గొన్నారు.

## గ్రామానికి ముఖ ద్వారం ఏర్పాటు

నవతెలంగాణ- బాలానగర్



బాలానగర్ మండల పరిధిలోని పెద్దయి పల్లి గ్రామానికి వెళ్లడానికి జాతీయ రహదారి పెద్దయిపల్లి గేటు వద్ద ముఖద్వారాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ ఇప్పనూరు శంకర్ తెలిపారు. ముఖద్వారం పనులను సర్పంచ్ శంకర్, ఎంపీటీసీ స్నేహ లత, నాగేందర్ ,పూజ కార్యక్రమాలు చేసి పనులను ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, జనార్ధన్, నర్సింలు, మైనారిటీ మైనారిటీ సెల్ అధ్యక్షులు జామీర్,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ' బాధిత కుటుంబాలకు అండగా ఉంటా '

నవతెలంగాణ మహమ్మదాబాద్



మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన షార్ట్ సర్క్యూట్ తో 3 గుడిసెలు దగ్ధం కావడంతో శనివారం బాధిత కుటుం బాలను ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి కుటుంబాలను పరామర్శించారు. తన వంతు సాయంగా ఒక్క కుటుంబానికి ఐదు వేల చొప్పున మూడు కుటుంబాలకు 15 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు గిరిధర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కిరణ్ కుమార్ రెడ్డి,బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గొల్ల రాజు,నర్సింలు, బోయిని రాజు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాలను ప్రతి రోజు పర్యవేక్షించాలి

- క్వాలిటీ కంట్రోల్ బృందాలు జిల్లాలో విస్తృతంగా పర్యటించాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



వనపర్తి : కంటి వెలుగు శిబిరాలను ప్రతిరోజు పర్యవేక్షించి, కంటి సమస్యలను గుర్తించి, వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వైద్య శాఖ సిబ్బందికి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వి, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి, ఉన్నతాధికారులతో కలిసి "కంటి వెలుగు" నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 19, 20వ తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన కంటి వెలుగు శిబిరాల వివరాలను వైద్య శాఖ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్లను, సంబంధిత అధికారులను ఆమె అభినందించారు. ప్రతి వారంలో సోమవారం నుండి శుక్రవారం వరకు క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని, శని, ఆదివారాలు క్యాంపులు నిర్వహించబోమని ఆమె తెలిపారు. ప్రతి రోజూ ఉదయం గం. 9.15 ని.ల లోపు కంటి వెలుగు క్యాంపుల సమాచారం అప్ డేట్ చేయాలని, జిల్లాలో ఉన్న క్వాలిటీ కంట్రోల్ బృందాలు విస్తృతంగా కంటి వెలుగు క్యాంపులో పర్యటించాలని, జిల్లా కలెక్టర్లు సదరు బృందాల ఫీడ్ బ్యాక్ తీసుకుని మరింత మెరుగ్గా కంటి వెలుగు శిబిరాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. రాష్ట్రంలో నిర్వహించిన రెండు (19, 20) రోజుల శిబిరాలలో 11 జిల్లాల పరిధిలో 53 శాతంకు పైగా కళ్ళద్దాల పంపిణీ, ఆర్డర్ అవసరం అయ్యాయని ఆమె తెలిపారు. జిల్లాలో రాబోయే 15 రోజులలో బఫర్ బృందాల ద్వారా ప్రత్యేక వర్గాల కోసం క్యాంపులు ఏర్పాటు చేయాలని, దీనికి అవసరమైన షెడ్యూల్ తయారు చేయాలని ఆమె సూచించారు. జిల్లాలో కంటి వెలుగు క్యాంపు నిర్వహణ సమయంలో పక్కాగా ట్యాబ్ ఎంట్రీ వివరాలు నమోదు కావాలని, ప్రతిరోజూ ట్యాబ్ ఎంట్రీ పర్యవేక్షించాలని ఆమె తెలిపారు. 100 రోజుల కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆమె ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) ఆశిష్ సంగ్వాన్, జడ్పీ సీఈవో శ్రావణ్ కుమార్, డిఎం హెచ్ ఓ డాక్టర్ రవిశంకర్, ఏవో డాక్టర్ సాయినాథ్, డిపిఓ సురేష్, డీఈవో రవీందర్, వనపర్తి, పెబ్బేర్, ఆత్మకూర్, కొత్తకోట మున్సిపల్ కమిషనర్లు విక్రమ్ సింహారెడ్డి, జాన్ కృపాకర్, రమేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లెనిన్ వర్ధంతి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రపంచంలో పెట్టుబడి ధరల నుండి శ్రామికులను ప్రజల కు మొత్తం మానవాళికి విముక్తి సోషలిజం ద్వారానే జరుగుతుందని సీపీఐ(ఎం) నాయకులు అన్నారు.సోషలిజానికి బాటలు వేసిన కమ్యూనిస్టు యోధుడు లెనిన్ 99 వ వర్ధంతి శనివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా లెనిన్ చిత్రపటానికి సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు, సీనియర్ నాయకులు కిల్లే గోపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రకాంత్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో మతం కులం జాతి రంగు భాషా ప్రాంతం లింగం పేరిట మనిషిని మనిషి దోచుకొని ఓ నూతన సమాజాన్ని ఓ పెద్ద భూభాగంలో ఆవిష్కరింపజేసి మానవ చరిత్ర గమనాన్ని శాశ్వతంగా సోషలిజం వైపు తిప్పిన చరిత్ర లెనిన్‌కు ఉందని వారు కొనియాడారు. రష్యాలో జార్ చక్రవర్తికి కంటిమీద కునుకు లేకుండా చేసిన మహా విప్లవకారుడు కమ్యూనిస్టు ధృవతార లెనిన్ అని అన్నారు. ప్రపంచానికి సాంఘిక వర్గ ప్రభుత్వ విధానాన్ని పరిచయం చేసి సమాన పనికి సమాన వేతనాన్ని అందించిన ప్రభుత్వం రష్యా దేనని వారు అన్నారు. రష్యా విప్లవ పోరాటంలో లెనిన్ అనేక ఎత్తుగడ ద్వారా విజయానికి దోహదపడ్డారని వారు గుర్తు చేశారు. నేడు దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం కమ్యూనిజంపై దాడులు చేస్తుందన్నారు. సమీష్టంగా పోరాటం చేసి తిప్పి కొట్టవలసిన అవసరం ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ నరసింహులు, ప్రశాంత్ ,భరత్, లక్ష్మయ్య, ఈశ్వర్, నందు, హనుమంతు, ప్రవీణ్ ,భాస్కర్ పాల్గొన్నారు.

## జీరో సర్వీస్‌తో బదిలీలు చేపట్టాలి : టీఎస్ యూటీఎఫ్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులు జియో సర్వీస్ తో చేపట్టాలని యూటీఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జావా రవి డిమాండ్ చేశారు.శనివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవరకద్ర కౌకుంట్ల మండలాలలోని పలు ప్రభుత్వ పాఠశాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి కానుకగా ఉపాధ్యాయల బలిలు చేపడితే సంతోషించామని తీరా పత్రికల్లో వస్తున్న కథనాలను చూస్తే గందరగోళమైన పరిస్థితి కనిపిస్తోందన్నారు. గత ఏడాది 317 2.ఓ స్వాతి ఇతర జిల్లాలకు వెళ్ళిన అనేకమంది ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ బదిలీలపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని వీరికి అవకాశం లేదంటూ వార్తా కథనాలు వెలువడ్డాయని ఆయన అన్నారు. జీరోసర్వీస్ గా పరిగణిస్తూ ప్రతి ఒక్కరికి అవకాశమి వ్వాలని చావారవి డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల మధ్య పంచాయితీ పెట్టి ప్రయోజనం పొందాలని ప్రభుత్వం యత్నిస్తుందని చావారవి ఆరోపించారు.పదోన్నతులలో భాషా పండితులకు వ్యాయామ ఉపాధ్యాయులకు తీరని అన్యాయం జరుగుతోందని చావా రవి అన్నారు. కోర్టు కేసులన్నీ పరిష్కరించి భాషాపండితులకు వ్యాయామ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్సి ఎన్నికల సమయంలోనే పిఈటీలు పండితులు గుర్తుకు వస్తున్నారని ఆయన తెలిపారు. పోరాడే సంఘాలు మద్దతిచ్చిన వ్యక్తులను చట్టసభలకు పంపించాలని చావా రవి కోరారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార పర్యటనలో టీఎస్ యూటీఎఫ్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు ఎన్ వెంకటేష్ ప్రధాన కార్యదర్శి కె రవికుమార్, రాష్ట్ర సీనియర్ నాయకులు ఎన్ కిష్టయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు వేణు గోపాల్, దేవరకద్ర,కౌకుంట్లమండలాల అధ్యక్ష కార్యదర్శులు ఎల్లప్ప.కృష్ణ,రవి, విజయలక్ష్మి,సునీత పాల్గొన్నారు.

## సీసీ ఉన్న రోడ్డు పైనే కొత్త రోడ్డా..?



జడ్చర్ల : జడ్చర్ల పట్టణంలోని 15వ వార్డు లో సిసి రోడ్డు ఉండగానే మళ్ళీ ప్రభుత్వ ధనం నుంచి దాదాపు 20లక్షల రూపాయల కొత్తగా రోడ్డు వేసేందుకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి శనివారం భూమి పూజ చేయడం విమర్శలకు తావిస్తోంది. పట్టణంలోని 15వ వార్డు కన్యకాపారమేశ్వరి ఆలయం ముందు దాదాపు 150మీటర్ల పొడవు రోడ్డు వేసేందుకు అధికారులు అంచనాలు సిద్ధం చేశారు. నిజానికి మున్సిపాలిటీ పరిధిలో మిషన్ భగీరథ పైప్ లైన్ చేపట్టే సమయంలో రోడ్డు సమీపంలో గుంతలు తీశారు.ఇప్పుడు ఆ గుంతలను మూసివేస్తూ ప్యాచ్ వర్క్ చేస్తున్నారు. కానీ బాటీ స్ట్రీట్ లో అన్ని దుకాణాల సముదాయాలు ఉన్నప్పటికీ ఇక్కడ సిసి రోడ్డు బాగానే ఉన్నా మళ్ళీ కొత్తగా ఉన్న రోడ్డు పైనే సీసీ రోడ్డు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం దానికి స్వయంగా ఎమ్మెల్యే రావడంతో సొంత పార్టీ నాయకులే కొందరు ఎందుకు రోడ్డు వేస్తున్నారో అంటూ విమర్శలు గుప్పించడం గమనార్హం. పట్టణం మొత్తం మిషిన్ భగీరథ అధికారులు ప్యాచ్ వర్క్ చేస్తుఇక్కడ మాత్రం రోడ్డు వేసేందుకు మున్సిపల్ వైస్ చైర్పర్సన్ ఇల్లు ఉండడంతోనే వేస్తున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా పట్టణంలో ఇంకా చాలా కలనిలలో రోడ్డు సమస్యలు వేధిస్తున్న ఇక్కడ మాత్రం మంచి రోడ్డు పైనే రోడ్డు వేయడం తగదని కొందరు వాపోతున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ దొరిపల్లి లక్ష్మిరవిందర్, వైస్ చైర్పర్సన్ పాలది సారిక రామ్మోహన్,కౌన్సిలర్లు రమేష్,కోట్ల ప్రశాంత్ రెడ్డి, సతీష్, ఉమశంకర్ గౌడ్, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు మన్నే గోవర్ధన్ రెడ్డి, దానిష్ ,డైరెక్టర్లు కొంగలి నాగరాజు, వెంకటేశ్వర్ రెడ్డి, ప్రదీప్ నాయకులు రవీందర్,రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వనపర్తి
2
ఆదివారం 22 జనవరి 2023



## ఫిబ్రవరి 6న చలో ఢిల్లీ

వనపర్తి రూరల్ : దళిత జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, వేధింపులను నివారించేందుకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వాలు అమలు చేయాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో శనివారం కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా వనపర్తి జిల్లా అధ్యక్షులు కాడే పాగు అశోక్ మాట్లాడుతూ దళిత జర్నలిస్టులపై దాడులను నివారించేందుకు దళిత జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నరేందర్ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 6న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. వృత్తి నిర్వహణలో భాగంగా అవినీతి అక్రమాలు భూ కబ్జాలకు సంబంధించిన వార్తలు రాస్తున్న జర్నలిస్టులను అక్రమార్కులు టార్గెట్ చేస్తూ దాడులకు దిగుతున్నారని అన్నారు. దేశ వ్యాప్తంగా దళిత జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కెళ్ళపల్లి రాజేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటేపా హుస్సేన్ ,పానుగంటి సురేందర్, రాష్ట్ర కార్యదర్శి అంకగళ్ల కర్ణాకర్ జిల్లా నాయకులు డి రవి ప్రసాద్ గంధం రవికుమార్, జిటి శ్యామ్, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సభ్యత్వానికి స్పెషల్ డ్రైవ్

వనపర్తి : నూతన మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఏర్పాటుకు, ప్రస్తుతం ఉన్న సంఘాలలో సభ్యత్వాన్ని పునరుద్ధరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ కింద ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్ ఏ రహమాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన మత్స్యకారులు వారి వారి సంఘాలలో తమ సభ్యత్వాన్ని పునరుద్ధరించుకోవాలని సూచించారు. కొత్తగా మత్స్య సహకార సంఘాలను ఏర్పాటు చేయాలనుకునే వ్యక్తులు కూడా ఈ కార్యక్రమం ద్వారా నమోదు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. సభ్యత్వాన్ని నమోదు చేసుకోవడంతో ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని గుర్తు చేశారు. సంఘాల ఏర్పాటు సభ్యత్వ పునరుద్ధరణకు జిల్లా మత్స్య శాఖ కార్యాలయాన్ని సంప్రదించి నమోదు చేసుకోవాలని సూచించారు.

# పాఠశాల ఇలా.. సదువులు సాగేదెలా?

- దుస్థితిలో ప్రభుత్వ పాఠశాల
- విద్యార్థినులకు మూత్రశాలలు కరువు
- 150 మంది విద్యార్థులకు ముగ్గురే టీచర్లు
- ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు









నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

పదర మండలం, ఇప్పలపల్లీ గ్రామంలోనీ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల శిథిలావస్థకు చేరుకొని తరగతి గదులకు తలుపులు, కిటికీలు లేక గోడలతో పైకప్పులతో అధ్వానంగా ఉందని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 150 మంది విద్యారులు విద్యను అభ్యసిస్తుండగా కేవలం ముగ్గురు టీచర్లు మాత్రమే ఉన్నారనీ.. ఇలా అయితే పిల్లల భవిష్యత్తు వారి సదువులు ఎలా ముందుకు సాగుతాయని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. అందులో ఆరో, ఏడవ తరగతి చదువుతున్న అమ్మాయిలకు టాయిలెట్‌రూమ్స్ సరిగాలేక కాలకృత్యాలు తీర్చుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి దుస్థితి నెలకొందని పలువురు విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ఇలా ఉంటే విద్యార్థుల సదువులు సాగేది ఎలా అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు గ్రామస్తులు, తల్లిదండ్రులు అభిప్రా యపడుతున్నారు.

## శాస్త్రీయ విద్యను అలవర్చుకోవాలి : వాకిటి శ్రీధర్



వనపర్తి : విద్యార్థులు శాస్త్రీయ విద్యను అలవర్చుకోవాలని మున్సిపల్ వైస్‌చైర్మన్ వాకిటి శ్రీధర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బ్లా సమ్స్ ఫ్లే వే పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైస్‌చైర్మన్ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శనలను తిలకించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్‌చైర్మన్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులన్నారు. విద్యార్థులు శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకొని, సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని అభిప్రాయపడ్డారు. కొత్తకొత్త ఆవిష్కరణలతో సమాజాన్ని విజ్ఞానం వైపు నడపాలని విద్యార్థులకు సూచించారు. వైజ్ఞానిక పదర్శనలు చేపట్టినందుకు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తిరుమల్, జంగిరిపురం కాలనీ అధ్యక్షులుకురుమయ్య, కార్యదర్శి రఘునాథ్‌రెడ్డి, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి, పాఠశాల ప్రధానో పాధ్యాయు రాలు అనురాధ, సుధాకర్, ఉపాధ్యాయబృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సదరం సర్టిఫికేట్లకు దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ - వనపర్తి రూరల్

ఈ నెల 21 నుంచి అర్హులైన దివ్యాంగులకు సదరం సర్టిఫికేట్లు పొందుటకు మీసేవ కేంద్రాలలో స్లాట్‌బుకింగ్ చేసుకోవాలని జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ నరేందర్ తెలిపారు. సదరం సర్టిఫికేట్లు పొందని వారు, రెన్యువల్ చేసుకునేవారు ముందుగా మీసేవ కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకుని సూచించిన తేదీలలో జిల్లా జనరల్ ఆసుపత్రి వనపర్తిలో సంబంధిత డాక్టర్ల చేత వికాలత్వ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని సర్టిఫికేట్లు పొందవచ్చని తెలిపారు వికలత్వ నిర్ధారణ పరీక్షలకు వచ్చేవారు కోవిడ్ 19 నిబంధనలు పాటిస్తూ మాస్కులు ధరించి సదరం శిబిరానికి రావాలని సూచించారు.

## చలో ఢిల్లీ పోస్టరావిష్కరణ



నవ తెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో చలో ఢిల్లీ పోస్టర్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఎంఏ ఖాదర్‌బాషా మాట్లాడుతూ తెలంగాణ విభజన చట్టంలోని హామీల సాధన కోసం కృష్ణాజలాల్లో మనకు రావాల్సిన వాటా కోసం తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధనకై ప్రజలను సంఘటితం చేయడం కోసం తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 30. 31 తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. జంతర్ మంతర్ దగ్గర 9 ఏళ్ల కేసీఆర్ పాలనలో అభివృద్ధి వాస్తవాలపై సెమినార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాలా తీయించి మూడున్నర లక్షల కోట్లు అప్పుచేసి నేడు ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్రన్ని దివాలా తీయించిన నాయకుడని ఎద్దేవా చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలను దేశవ్యాప్తంగా తెలియజేయడం కోసం చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాలకృష్ణ, పట్టణ అధ్యక్షులు రఘునాయుడు, మండల అధ్యక్షులు పిక్కిలి బాలయ్య. టౌన్ ప్రధాన కార్యదర్శి శాంతారామ్ నాయక్, జన సమితి సీనియర్ నాయకులు మన్యం పాల్గొన్నారు.

## ఆలయానికి విరాళం అందజేత

నవతెలంగాణ - ఆత్మకూరు



పట్టణంలో నూతనంగా నిర్వహిస్తున్న హరిహర పుత్ర అయ్యప్ప స్వామిదేవాలయ నిర్మాణానికి ఆత్మకూరు పట్టణానికి చెందిన ట్రాన్స్‌కో ఇన్స్పెక్టర్ మహేష్ దంపతులు నిర్వాహ కులకు పదివేల నగదును శనివారం అందజేశారు. అందుకు నిర్వాహకులు గాడి లక్ష్మీనారాయణ, శ్రీధర్ గౌడ్ లు వారిని అభినందించారు. కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని ఆయన కోరారు.

## పోరాటాల ఫలితంగానే సర్వే ..

పాన్‌గల్ : పేద రైతుల పోరాటాల ఫలితంగానే రెవెన్యూ అధికారులు కేతేపల్లి శివారులో 627 సర్వే నెంబర్‌లో అధికారులు సర్వే ప్రారంభించారు. పాన్‌గల్ మండలం కేతేపల్లిలో నిరుపేద రైతులకు గత 30 ఏళ్ల కిందట 627 సర్వే నెంబర్లు కేతేపల్లి శివారులో గల భూమిలో 12.33 గుంటల భూమిలో పేదలకు పట్టాలిచ్చారని పేర్కొన్నారు. ముప్పైఏళ్ల గడుస్తున్నా నేటికీ రైతులకు పొజిషన్ చూపుకుపోవడంతో ఆ గ్రామ రైతులు తహసీల్దార్ కార్యాలయం ఏదుట అనేక పోరాటాలు చేసినట్లు రైతులు వివరించారు. దీంతో అధికారులు దిగివచ్చి శనివారం 627 సర్వే నెంబర్ కేతేపల్లిలో తహసీల్దార్ ఆధ్వర్యంలో సర్వే చేపట్టారని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేలు డీటీ చక్రపాణి ఇన్స్పెక్టర్లు తిరుపతయ్య పాల్గొన్నారు.

## 'ఆత్మగౌరవ సభను విజయవంతం చేద్దాం'

పానగల్ : కొల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు ఆదేశాల మేరకు.. పాన్‌గల్ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాల యంలో ఆదివారం జరిగే దళిత గిరిజన ఆత్మగౌరవ దండోరా సభను విజయ వంతం చేయాలని కాంగ్రెస్‌నాయకులు కోరారు. శనివారం జన సమీకరణకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో పాన్ గల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్‌జిల్లా కార్యదర్శి బుసిరెడ్డిపల్లి కృష్ణ , జిల్లా మహిళ కార్యదర్శి సరోజమ్మ ,పాన్‌గల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ నాయుడు, మండల మాజీ సర్పంచ్ కుమ్మరి బాలస్వామి, కాంగ్రెస్ మండల ఉపాఅధ్యక్షులు రంజిత్, మండల కార్యవర్గ సభ్యులుకేతేపల్లి శ్రీను, చింతకుంట అధ్యక్షులు శ్రీను, నేనావత్ నగేష్‌నాయక్, టీపీసీసీ సోషల్ మీడియా విభాగం, వెంగాళాయి పల్లి గ్రామ అధ్యక్షులు నాగన్న ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# లెనిన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్



నవతెలంగాణ - వనపర్తి కమ్యూనిస్టు నేత, కామ్రేడ్ లెనిన్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సీపీఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో లెనిన్ చిత్రపటానికి పూల మాలలు వేసి 99వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ లెనిన్ ఒక సాధారణ కుటుంబంలో జన్మించాడని,ఆయన విద్యార్థి దశ నుంచే పోరాటాలకు నాంది పలికారని చెప్పారు. పాఠశాలలో ఒక ప్రోగ్రామ్ సందర్భంగా బంగారు పతకం గెలిచారని, అతనికి ఇవ్వాలా వద్దా అని చర్చలు జరిగాక చివరికి పథకం ఇచ్చారని, ఆ సందర్భమే వర్గ పోరాటానికి దారి తీసిందని రచనల్లో వెల్లడించారని వివరించారు.ఆయన జీవితకాలం 54 సంవత్సరాలు గడిపారని, అందులోనూ వర్గ పోరాటాలకే ఎక్కువ సమయం కేటాయించారని తెలిపారు. పార్టీ ఆధ్వర్యంలో అనేక వర్గ పోరాటాలు నిర్మించారన్నారు. జార్జ్ చక్రవర్తి అనే రాజును గద్దెదింపిన మహనీయుడు లెనిన్ అన్నారు. రష్యాలో కమ్యూనిస్టు రాజ్యం ఏర్పడ్డాకనే, సోషలిస్టు దేశాల్లో కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చాయని పేర్కొన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చాక 14 మంది ప్రధాన మంత్రులు పాలించారని, వారంతా కలిసి 68 వేల కోట్ల అప్పు చేస్తే, నేడు భారతదేశంలో అధికారంలోకి వచ్చిన ప్రధానమంత్రి మోడీ కేవలం ఎనిమిదేళ్లలోనే లక్ష కోట్ల అప్పులు చేశాడని విమర్శించారు. కులాలు, మతాలు, హిందూ రాజ్యం ప్రాతిపదిక రాజ్యాలు ఏర్పడితే వినాశనమే తప్ప, దేశాలు, రాజ్యాలు బాగుపడేది లేదని ఆయన గుర్తు చేశారు. చైనాలో 100 సంవత్సరాల నుంచి కమ్యూనిస్టుల పాలన కొనసాగుతుందని గుర్తు చేశారు. భారతదేశంలో మోడీ అధికారంలోకి వచ్చాక 39 ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేయడం, ప్రైవేటీకరించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికీ 18 రాష్ట్రాలలో బీజేపీ అధికారం చేపట్టిన మత ఘర్షణలు, ఆర్థిక అసమానతలు తప్ప అభివద్ధి జరగలేదని విమర్శించారు. మతం, కులం పేరుతో రాజకీయ విలువలను దెబ్బతీస్తూ, దేశాన్ని అప్పుల పాలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని భారతదేశంలో గద్దెదించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో పరిపూర్ణం, భాస్కర్, బాబు, రత్నం, మైకెల్, రాము, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీపీఎల్ విజేత మన్యం రైడర్స్





నవతెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు పట్టణంలో చౌడేశ్వరి జాతర సందర్భంగా నిర్వహించిన పీపీఎల్–13ఎడిషన్ విజేతగా మన్యం రైడర్ నిలిచింది. శుక్రవారం ఫైనల్ మ్యాచ్‌లో రాఘవేంద్ర వారియర్స్ వర్సెస్ మన్యం రైడర్స్ పోటీ పడగా టాస్ గెలిచి రాఘవేంద్ర వారియర్స్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన మన్యం రైడర్స్ టీం మూడు వికెట్లు కోల్పోయి 117 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన రాఘవేంద్ర వారియర్స్ జట్టు మూడు వికెట్లు కోల్పోయి 104 పరుగుల చేసి లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. దీంతో పీపీఎల్–13 ఫైనల్ విజేతగా మన్యం రైడర్స్ నిలిచింది. స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఆటలో గెలుపోటములు సహజమన్నారు. మొదటి బహుమతిగా రూ.35వేలు ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ అందించారు. మొదటి కప్పు దాత డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి సరోజిని హాస్పిటల్, రెండో బహుమతి దాత కట్ట శ్రీనివాస్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ రూ.25000 లు, షీల్డ్ దాతగా రవీందర్ నాయుడు పాతపల్లి సర్పంచ్ అందించారు. మూడో బహుమతి దాతగా పెబ్బేరు మండల ఎస్సై బీ రామస్వామి రూ.15000లు, షీల్డ్ దాతగా పుట్టా నాగరాజు విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రె స్వామి, మంగరాయి శ్యామల మన్యం పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ , పీపీఎల్ వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సహదేవుడు, ఆజాద్ అధ్యక్షులు క్రాంతికుమార్ నాయుడు, ప్రధాన కార్యదర్శి మేకల యల్లయ్య యాదవ్, వనపర్తి జిల్లా ఫుట్బాల్ అఫీషియల్ అధ్యక్షుడు కృష్ణ కుమార్ రెడ్డి అప్సర్ రవీందర్ నాయుడు, మోర్తాజ, డాక్టర్ భరత్, ఎద్దుల సాయినాథ్, సాయి గౌడ్,7 జట్ల టీం ఫ్రాంచైజర్‌లు, కెప్టెన్లు, ఆర్గనైజర్లు చిన్న రాములు, అసాద్, చంద్రశేఖర్, ఉమాశంకర్,శ్రీకాంత్, వినోద్, మునీశ్వర్ నాయుడు, సల్మాన్ , కళ్యాణ్, కాశీ విశ్వనాథ్, చింటూ,తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా మహిళా సంఘం .. నూతన కార్యవర్గం ఎన్నిక



పాన్‌గల్ : మండలంలోని తెల్ల రాళ్లపల్లి తండాలో శనివారం ఐద్వా మహిళా సంఘం గ్రామ నూతన కార్యవర్గాన్ని 12 మందితో కమిటీ సభ్యులతో ఎన్నుకున్నట్లు ఐద్వా మహిళా సంఘం వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శి సాయినీల అన్నారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం మహిళలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. పెంచిన ధరలను తగ్గించాలని 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, సమానం పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు చిట్టెమ్మ, సర్పంచ్ శాంతమ్మ, ఉపాధ్యక్షులుగా భారతి, కార్యదర్శిగా చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీలు ప్రారంభం

- మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి

నవ తెలంగాణ - పెబ్బేరు

పట్టణంలో వైభవంగా నిర్వహించే చౌడేశ్వరి దేవి జాతర సందర్భంగా రెండో రోజు టీడీపీజాతీయ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖం రెడ్డి బండలాగుడు పోటీలు ప్రారంభించారు. పెబ్బేరు పురపా లక పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను రెండో రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో సాంప్రదాయంగా వృషభ బలాలను నిరూపించుకోవడానికి బండలాగుడు పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. రైతు కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి పోటీలను నిర్వహించడం ఆనవాయితీగా మారిందని అన్నారు. అనంతరం అనంతరం పెళ్ళి తెలంగాణ టీడీపీ యువ ఫెడరేషన్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో, టీడీపీ నాయకులు అచ్యుత రామారావు, వెంకట యాదవ్, స్థానిక నాయకులు రాజశేఖర్, బాలస్వామి, మాధవరెడ్డి, నాధమయ్య డాక్టర్ ఆలిపిరి, అఖిల్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





## కలెక్టర్‌ను కలిసిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ - అమరచింత

మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలపై వనపర్తి జిల్లా కలెక్టర్ యాస్మిం భాషను అమరచింత మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ నాగ భూషణంగౌడ్, మాజీ జెడ్పీటీసీ రాజేందర్ సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఏ రాజు, మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, నరసింహులు గౌడ్‌లు శనివారం కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో వారు మాట్లాడుతూ. మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆదేశాను సారంగా వనపర్తి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసి మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. అమరచింత మున్సిపాలిటీ పరిధిలోని పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. దుంపాయి కుంటలోని జరుగుతున్న గుడిసెల పోరాటం ప్లాట్ల కలెక్టర్ దృష్టికి తీసుకురాగా కలెక్టర్ దీనికి సానుకూలంగా స్పందించి త్వరలోనే దుంపాయి కుంటల్లోని ఉన్న భూమిని మొత్తం సర్వే చేయించి పట్టా కలిగిఉండి నిరుపేదలైన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం న్యాయం చేయడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారని వారు తెలిపారు. తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ నుంచి అమరచింత మున్సిపాలిటీకి మంజూరైన మూడు కోట్ల 30 లక్షల నిధులతో సీసీరోడ్డు నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

## సీసీరోడ్డు పనులకు భూమిపూజ



నవతెలంగాణ - అమరచింత

మండలంలోని ధర్మాపూర్ గ్రామంలో రూ.20 లక్షల నిధులతో మంజూరైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం సీసీరోడ్డు పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. సర్పంచ్ గోపిరెడ్డి, మార్కెట్ చైర్మన్ ఎస్ఏ రాజు, మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్‌లు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అనేక నిధులను కేటాయిస్తూ అభివృద్ధికి సహకరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు మహిపాల్, పల్లె వెంకటయ్యకో ఆప్షన్ సభ్యులు శానవాజ్ ఖాన్, హెరాలీ యదా దాసరల సంఘం మండల అధ్యక్షులు పురుషోత్తం, శ్రీనివాసులు, వీటితోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## షాదీఖానా అభివృద్ధి పనులు వేగవంతం



నవతెలంగాణ - అమరచింత

షాదీఖానా అభివృద్ధి పనులను వేగవంతం చేసినందుకు ముస్లిం సదర పట్టణ కమిటీ అధ్యక్షులు అయూబ్ ఖాన్, ఇంజనీర్ ఇక్బాల్‌కు జామియామజీద్‌సదర్ కమిటీ ఆధ్వర్యంలో శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. శనివారం మండలకేంద్రంలో ముస్లిం పట్టణ సదర్ కమిటీ అధ్యక్షులు అయూబుఖాన్ మాట్లాడుతూ అమరచింతలో జా మియా మసీదులో పలు అభివృద్ధి పనులతో పాటు షాదీఖానా అభివృద్ధి పనులను వేగవంతం చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ముస్లిం సదర్ కమిటీ, జామియా మస్జిద్ కమిటీ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ఆలయ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

**తిమ్మాజీపేట:** మండలంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవానికి గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డిని శనివారం హైదరాబాదులోని వారిగృహంలో కలిసి సాధనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందించారు. ఆలయ ప్రారంభోత్సవం ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి ఒకటి వరకు మూడురోజులపాటు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవాలయ నిర్మాణానికి రెండు లక్షలు విరాళం అందించారు. ఈ గ్రామ సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగుప్రదీప్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు దాచేపల్లివేణుగోపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ హుస్సేని, కావలి లక్ష్మయ్య ఉన్నారు.

## రూ. లక్షా విరాళం అందజేత



నవతెలంగాణ- ఊరుకొండ

మానవాళి మనుగడలో అన్నిదానాల కంటే అన్నదానం గొప్పదని.. ప్రతి జీవికి ఆహారం ఎంతో అవసరమని ప్రతి ఒక్కరూ తమకు తోచిన సాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బేక్కిరి సునీత రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం స్వామివారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన బేకరీ రాజశేఖర్‌రెడ్డి దంపతులు ఆలయానికి తమవంతుగా రూ. లక్ష రూపాయల విరాళం ఆలయ ఈవో శ్రీనివాస్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలికి ఐక్యత ఫౌండేషన్ పరామర్శ



నవ తెలంగాణ- వెల్దండ

మండలంలోని మహాత్మగాంధీ తండాకు చెందిన రాత్లావత్ చప్లి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. ఐక్యతఫౌండేషన్ సభ్యులు శనివారం చంప్లి ఆరోగ్య పరిస్థితిపై తండా వచ్చి ఆమెను పరామర్శిం చారు. తండా యువ నాయకులు రఘు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘు వేందర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. విషయం తెలుసుకున్న చైర్మన్ చంప్లి ఆరోగ్య రక్షణ కు రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోతేపల్లి పల్లి ఎంపీటీసీ చిట్టీకాడురామ్, ఫౌండేషన్ సభ్యులు కొండల్‌యాదవ్, రమేష్ నాయక్,జగన్, సర్పంచ్ శంకర్ నాయక్, వార్డ్ మెంబెర్ శ్రీనునాయక్, మణిపాల్, నాయకులు దేశ్యనాయక్, రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల గర్భకోశ వ్యాధిపై జాగ్రత్తగా ఉండాలి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

పశువుల గర్భకోశ వ్యాధిపట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలని పశువైద్యాధికారి శ్రావణి అన్నారు. శనివారం మండలంలోని నేరేళ్లపల్లిలో పశువుల కు గర్భకోశ వ్యాధుల వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 48 పశువులకు చూడి పరీక్షలు చేసి, వైద్యం అందించారు. అలాగే మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరసింహారెడ్డి, పశువైద్య సిబ్బంది నరేష్, తిరుపతయ్య, మన్మధచారి, పాడి రైతులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికురాలు మృతిపై పలువురి పరామర్శ



నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన పంచాయతీ కార్మికురాలు సల్వాది నాగమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. ఈ విషయం తెలిసిన పంచాయతీ యూనియన్ అధ్యక్షుడు , సీఐటీయూ మండల కన్వీనర్ ఇంద్రకంటిబాలస్వామి, మృతురాలు ఇంటికివెళ్లి మృతురాలి పార్థివ దేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలుమూరి రాములు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు తుపాకులవెంకటేష్, పలువురు గ్రామపంచాయతీ కార్మికులు నాగమ్మ మృతిపై దిగ్భ్రాంతిని తెలియజేశారు.

## ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ - తిమ్మాజీపేట

నేడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలంలో మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించ తలపెట్టిన దళిత, గిరిజన ఆత్మగౌరవ మహాసభను విజయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు దానం బాలరాజు అన్నారు. మండలంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో దళిత, గిరిజనులు తరలివచ్చి ప్రజావ్యతిరేక టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు సహకరించలన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో సాగదేవ్, ఆంజనేయులు సేవాగ్ పాల్గొన్నారు.

**అచ్చంపేట :** నాగర్ కర్నూల్‌జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నేడు ఆదివారం నిర్వహిస్తున్న దళిత, గిరిజన ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని, అమ్రబాద్, జెడ్పీటీసీ, సీబీఎం ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ అనురాధ పిలుపునిచ్చారు.

## ఊరుకొండ పేట నుంచి బయలుదేరిన బండ్లు..

- జెండా ఊపి ప్రారంభించిన సర్పంచ్



నవతెలంగాణ- ఊరుకొండ:

మండల పధిలోని శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శకటోత్సవ బండ్లు తిప్పుట కార్యక్రమానికి ఊరుకొండపేట నుంచి బయలుదేరిన బండ్లకు సర్పంచ్ దండోద్కర్ అనితనాగోజి అధ్యక్షతన జెండా ఊపిప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామవార్డ్‌సభ్యులు, గ్రామపెద్దలు, యువకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కళారూపాలను

## వెలికి తీసేందుకే కళనాటకాలు

నవతెలంగణ- పెంట్లవెల్లి

మండల కేంద్రంలోశనివారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పా ఠశాలలో జరిగిన బాలసభలో విద్యార్థులు తమ అద్భుతమైన ప్రతి భాపాటవాలు ప్రదర్శించినట్లు ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతినెలా నిర్వహించే కార్యక్రమం ఈ బాల సభవల్ల విద్యార్థుల్లో మంచి కళాపోషణ, లలితకళలుపై ఆసక్తి ఏకాపా త్రాభినయం, నాటికలు పాటలు మొదలైన అంశాలను వెలికి తీసేందుకు ఎలాంటి భయం లేకుండా ప్రదర్శించడంపై విద్యార్థుల్లో కళ బయటకు వస్తుందన్నారు. ఆయన విద్యార్థులు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదతరులు పాల్గొన్నారు.



# వైభవంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

- స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జెడ్పీ చైర్‌పర్సన్



నవతెలంగాణ - ఊరుకొండ

మండలపరిధిలోని శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మో త్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ముందుగా ఊరుకొండపేట అర్చకుల ఇంటి నుండి స్వామివారి ఉత్సవమూ ర్తిని ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు. శనివారం బ్ర హ్మోత్సవాల్లో భాగంగా శకటోత్సవం (బండ్ల తిరుగుట) కార్య క్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీచైర్‌పర్సన్ శాంతకుమారి రవీందర్ ఆలయ అభివృద్ధి కమిటీ, ఆలయసిబ్బంది, ప్రజా ప్రతి నిధులతో కలిసి జెండా ఊపిప్రారంభించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రైవేట్ వా హ నాలలో వచ్చినభక్తులు, యాత్రికులు ఆలయం చుట్టూ హను మా న్ నామస్మరణ చేస్తూ ప్రదక్షణలు చేశారు. దేవాలయ ప్రాంగణం భక్తజనంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాధ జంగయ్య, స్థానిక సర్పంచ్ దం డోద్క ర్ అనిత నాగోజి, ఎంపీటీసీ ఈశ్వరమ్మ ముత్యాలు, ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలి

- జిల్లా రిసోర్స్ పర్సన్ కోటేశ్వరరావు



నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల గ్రామ పంచాయతీలు కార్యదర్శులు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు కలసికట్టుగా గ్రామాలాభివృద్ధికి కృషిచేయాలని జిల్లా రిసోర్స్ పర్సన్ కోటేశ్వరరావు సెక్రటరీలకు అధికారులకు సూచించారు. శనివారం మండలంలోని పీఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో పంచాయతీ కార్యదర్శులకు, మండలపరిషత్ అభివృద్ధి అధికారులకు శిక్షణాతరగతులు నిర్వహించారు. ఈ శిక్షణాతరగతులకు జిల్లా రిసోర్స్‌పర్సన్ వెంకటేశ్వరరావు, డీఆర్‌డీఏవో వెంకటయ్య, ఏవో నటరాజన్ ముఖ్య అతిథులుగాపాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జీపీడీపీ 2023టి 24 ప్రిపవేటరిప్లాన్ మరియు పంచాయతీలలో సస్ట్కనబుల్‌మిషన్, అంత్యోదయాలో గుర్తించిన అసంపూర్తి పనులను గురించి వారు వివరించారు. వాటిని పూర్తిచేసే మార్గాలను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోకృష్ణయ్య పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్

నవతెలంగాణ -కందనూలు



74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో అత్యంత ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని నాగర్ కర్నూల్ అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో ఈనెల 26న స్థానిక పోలీస్ గ్రౌండ్ లో నిర్వహించే 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత ఏడాది ఆగస్టు 15న నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అధికారులందరూ సమన్వయంతో బాగా నిర్వహించారని, ఈసారి కూడా గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. వేడుకలలో అధికారులకు కేటాయించిన విధులు పక్కాగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పెరేడ్ మైదానంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేయనున్నారని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబిస్తూ డిఆర్డీఏ, అటవీ, హార్టికల్చర్, అగ్రికల్చర్, వెటర్నరీ, ఎస్సీ కార్పొరేషన్, శాఖలు ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా అందరినీ ఆకట్టుకునేలా ఉండాలన్నారు. ఆయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ పెరేడ్ మైదానంలో షామియానా, కుర్చీలు, బారికేడింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించాలని తాసిల్దార్, మునిసిపల్ కమిషనర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు చంద్రశేఖర్ రావు, నర్సింగరావు, గోవిందరాజులు, జీవి రమేష్, సీతారాం, కృష్ణ, పత్య నాయక్, ఉష రామ్ లాల్ మోహన్ బాబు, వెంకటలక్ష్మి, డి.ఎస్.పి మోహన్, మున్సిపల్ కమిషనర్ జయంత్ కుమార్ రెడ్డి, ఆర్డీవో నాగలక్ష్మి, తాహసిల్దార్ పాల్గొన్నారు.

# నిరుపేదకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం

- ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి
- 2లక్షల50 వేలు సహాయనిది చెక్కు అందజేత



నవతెలంగాణ-తెలకపల్లి

నిరుపేదల ఆరోగ్య రక్షణకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సీఎం రిలీఫ్ ఫండ్‌పథకం వరం లాంటిదని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నా రు. శనివారం మండల పరిధిలోని గట్టునెల్లికుదురు గ్రామానికి చెందిన దేశ ముని నాగులయ్య గుండె నొప్పితో బాధపడుతుండగా స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి విషయం తెలుసుకున్న వారు వెంటనే అతడిని నిమ్స్‌ఆస్పత్రిలో చేర్పించి అతడికి ఆపరేషన్ చేయించి సీఎం సహాయనిధి నుంచి రూ. 2 లక్షల 50 వేల రూపాయ లు సీఎంరిలీఫ్ ఫండ్ మంజూరు చేయించి శనివారం బాధిత కుటుంబానికి అంద జేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు ఈ దుల నరేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్‌మాధవరం హనుమం తరావు, ఎంపీపీ కొమ్ము మధు, రైతుబంధు అధ్యక్షుడు గుజ్జ మాధవరెడ్డి, సర్పంచ్ సుగుణ బాబు గౌడ్, మండల బీఆర్ఎస్ నాయకులు కృష్ణయ్య చన్న నరసింహ పాల్గొన్నారు.

## బీసీలకు రాజకీయంగా తీరని అన్యాయం

నవ తెలంగాణ -కందనూలు

జిల్లా కేంద్రం బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన ముఖ్యనాయకుల సమావేశంలోబీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్‌లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన కొత్తలో అధికారంలో వస్తే తమిళనాడు తరహాలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 68 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన కెసిఆర్ 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 22.7 శాతానికి తగ్గించి బీసీలకు రాజకీయంగా తీరని అన్యాయం చేశారని తెలిపారు, దేశ జనాభా గణనలో బీసీ ఉపకులాల గణనకు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేసిన రాష్ట్ర ప్రభుత్వం, టిఆర్ఎస్ పార్టీ జాతీయ పార్టీగా అవతరించింది కాబట్టి చట్ట సభల్లో బీసీ ల రిజర్వేషన్లు, దేశ జనాభా గణనలో బీ సీ కులాల గణన చేపట్టాలని బీసీ కులాలు చేస్తున్నా డీమాండ్స్ పై మీ వైఖరి తెలపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, జిల్లా అధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, బీసీ యువసేన జిల్లా అధ్యక్షులు నే ష లక్ష్మయ్యరైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్, బీసీసేన నియోజకవర్గం అధ్యక్షులు కొత్ర శ్రీను, పోలె శ్రీకాంత్,చెన్నయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన

- ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు

నవతెలంగాణ- తెలకపల్లి

ఓటు వజ్రాయుధమని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కారువంగ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కోసం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడి ఆధ్వర్యంలో విద్యార్థులకు మాక్( మాదిరి) ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఓటు విలువ తెలియడంతో పాటు ఓటు వేసే విధానం, ఎన్నికల్లో పోటీ చేసే విధానం, ఎన్నికల విధి నిర్వహణ లాంటి విషయాలను విద్యార్థులు స్వయంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాపాఠశాలలో విద్యార్థులకు మాదిరి ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు టై బెల్టు, బ్యాడ్జి పంపిణీ



నవ తెలంగాణ -వంగూరు

మండలంలోని పోతారెడ్డిపల్లిలో కీర్తిశేషులు పులిజాలఎల్లమ్మ చిన్నలింగయ్య వర్ధంతి సందర్భంగా వారి కుమారులైన పులిజాల పరుశరాములు, పులిజాలహుస్సేన్ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు శనివారం టై బెల్టు, బ్యాడ్జి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఎంఈవో శంకర్ నాయక్, సర్పంచ్ సిలక శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి మనిషిసేవాధృకృథం కలిగి ఉండాలని, విద్యాభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు సిలక బాల్రెడ్డి, మాజీ సర్పంచిరామస్వామి, యూటీఎఫ్, మండల అధ్యక్షుడు నరసింహ, రిటైర్డ్ ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, మాజీచైర్మన్ పురుషోత్తం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి, కిరణ్, నిఖిల్, సృజన, శేఖర్, బాలస్వామి పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండలంలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన సల్వాది నాగమ్మ అనే మహిళ గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఉదయం మృతి చెందింది. ఈ విషయం తెలిసిన టీపీసీసీ సభ్యుడు చింతలపల్లి జగదీశ్వరరావు గ్రామానికివెళ్లి మృతురాలు నాగమ్మ పార్థివదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి బాధిత కుటుంబానికి రూ. 5వేలు సాయం చేశారు. ఆయనతోపాటు సర్పంచ్‌బత్తుల నాగమ్మ, కురుమయ్య, ఉపసర్పంచ్‌మూగశ్యామల, శివ, ఎంపీటీసీ తలారికాజా, మాలమహానాడు జిల్లాకార్యదర్శి గుర్రాల బాలయ్య, తదితరులు ఉన్నారు.

## రూ. 6.5 లక్షల ఎల్‌వోసీ అందజేత



**ఊరుకొండ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆపదలో ఉన్న.. ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఉన్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సాయం అందజేస్తుందని టీఆర్ఎస్ యువ నాయకులు వెంకటేష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని బొమ్మరాసిపల్లికి చెందిన విజయ్‌కుమారుడు మాస్టర్ తులసిదర్ వినికిడి సమస్యతో బాధపడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకు పోవడంతో సానుకూలంగా స్పందించిన ఆయన బాబుచికిత్స నిమిత్తం రూ.6.50 లక్షల ఎల్ఓసీని ఎమ్మెల్యే చేతులమీదుగా లబ్ధిదారుడికి అందచేశారని తెలిపారు. అదేవిధంగా మండలంలో బీఆర్ఎస్ నాయకుల దాడిలో గాయపడి మహబూబ్‌నగర్ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నర్సంపల్లి సర్పంచ్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు నిరంజన్‌గౌడ్‌ని ముఖ్యనేతలు మాజీ ఎంపీ జితేంద ర్‌రెడ్డి, శాంతికుమార్, శ్యాంసుందర్ రెడ్డిలు పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**కందనూలు:** బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో శనివారం వనపట్ల గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అసెంబ్లీ అధ్యక్షుడు మాట్లాడుతూ.. వనపట్ల పాఠశాల మనఊరు-మనబడి కింద సెలెక్ట్ అయినప్పటికీ విద్యార్థులకు కనీస అవసరమైన టాయిలెట్స్ లేవని విమర్శించారు. 1-8వ తరగతి వరకు విద్యార్థులున్న టాయిలెట్స్ కోసం ఆరుబయటికి వెళ్లడం శోచనీయమన్నారు. మనఊరు -మనబడిలో అయిన విద్యార్థులకు సరిపడా టాయిలెట్స్ కట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ప్రధానోపాధ్యయులు మధ్యాహ్న భోజనాన్ని రోజూ తనిఖీచేసి, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, బీఎస్పీ పట్టణ అధ్యక్షుడు కల్యాణ్, నాయకులు మంతటి రాములు, బాలరాజ్, కృష్ణ, సురేష్, కృష్ణయ్య, కురుమయ్య పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధనకోసం ప్రేరణ తరగతులు



నవతెలంగాణ -తాడూరు

పదోతరగతి ఉత్తమ ఫలితాల సాధనకోసం ప్రేరణ తరగతులు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భల్లాన్‌పల్లిలో శనివారం జిల్లా ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు పదోతరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా చదివితే ఉన్నత ఫలితాలను పొందవచ్చు అన్నారు. అదేవిధంగా సర్పంచ్ అశోక్ తన సొంత డబ్బులు దాదాపుగా 20 వేలతో పాఠశాల విద్యార్థులకు టై బెల్ట్ బ్యాడ్జీలు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పదవులు అధిరోహించాలి..

- జెడ్పీ చైర్ పర్సన్ ను సన్మానించిన సర్పంచ్

**ఊరుకొండ:** జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి రవీందర్ భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ముత్తర్లపల్లి సర్పంచ్ వీ రెడ్డి పర్వత్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో జెడ్పీ చైర్పర్సన్ శాంతకుమారి రవీందర్‌ను సర్పంచ్ వీరెడ్డి పర్వత్ రెడ్డి మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి పూలగుచ్చం అందిస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ కమిటీసభ్యులు, ఆలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ : కలెక్టర్

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

జిల్లాలో గ్రూప్స్ పరీక్షలు రాస్తున్న పేట జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులకు ఉచితంగా కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని పేట కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్ 2,3, ,4 పరీక్షలకు సిద్ధ మవుతున్న జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులు ఆసక్తి గల వారు జనవరి 31 సాయంత్రం 5 గంటల లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించా రు. ఎంపికైన అభ్యర్థులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత మూడు నెల ల పాటు బోధన మరియు ప్రతి విద్యార్థికి రోజుకు 75 రూపాయలు భోజన వసతికి చెల్లిస్తున్నట్లు, రూ. 1,500 రూపాయల విలువైన స్టడీ మెటీరియల్ అందజేస్తున్నట్లు తెలిపారు.

## పీఆర్టీయూ టీఎస్ డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం పేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి పీఆర్టీయూ టీఎస్డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సంక్షేమంకోసం నిరంతరం కృషి చేయాలన్నారు. త్వరలో ఉపాధ్యాయుల పదోన్న తులు, బదిలీలు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పీఆర్టీయూటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.జనార్దన్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..సీపీఎస్ రద్దు అంశం మీద సీఎం కేసీఆర్‌తో మాట్లాడి సానుకూలంగా తీసుకునే విధంగా చూడాలని, 317 జీవో వలన నష్టపోయిన ప్రతి ఉపాధ్యాయునికి న్యాయం చేయాలని పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో పేట దామరగిద్ద అధ్యక్షులు రఘువీర్, సత్యనారాయణ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి జహీరుద్దీన్, రాష్ట్ర బాధ్యులు కృష్ణయ్య, నరేష్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం పేట జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజు, ఉపాధ్యాయులు భానుప్రకాష్, మహేష్, సుధాకర్, శేషప్ప తదితరులు పాల్గొన్నారు.

## 12 మంది బాలకార్మికులకు విముక్తి



నవ తెలంగాణ -మరికల్

మండలంలో ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం ఆపరేషన్‌స్మైల్ బృందం దాడులు చేసి 12మంది బాలకార్మికులను పట్టుకున్నారు. ఇందులో 11మంది బాలికలు,1బాలుడు మొత్తం 12 ఉన్నారు. వీరంతా ఒరిస్సారాష్ట్రానికి చెందినవారు. ఇటుక బట్టీలలో కూలీ పనులలో బాలకార్మికులుగా పనిచేస్తు న్నారు. ఆపరే షన్‌స్మైల్ బృందందాడులు చేసి పట్టుకున్నారు. తదు పరిపిల్ల లను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి పిల్లలకు వారి తల్లిదండ్రుల కు కౌన్సిలింగ్ ఇవ్వడం తోపాటు బాలకార్మికులను పనిలో పెట్టుకున్న వారికి జరిమానా విధించడం, కేసులునమోదు చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్100కాల్‌చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు.

## ఘనంగా అంబిగర చౌడయ్య జయంతి

నవ తెలంగాణ- కృష్ణ

అంబిగర చౌడయ్య జయంతిని మండలకేంద్రంతో పాటు హిందూపూర్, తంగడిలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో అంబిక చౌడయ్య సంఘ నాయకులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన కార్యాలను, చూపిన సన్మార్గాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మల్లేష్, గౌరీశంకర్, రవి,అంబరీష్,శంకర్, మంజు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాంక్ అకౌంట్ బుక్‌పంపిణీ

**ఊట్కూర్:** మండలంలోని చిన్నపొర్లలోని జెడ్పీహెచ్ఎస్ తెలుగు మీడియం పాఠశాలలో విద్యార్థులందరికీ ఎస్బీఐ బ్యాంక్ అకౌంట్ ఓపెన్‌చేయించారు. అలాగే శనివారం విద్యార్థులకు అకౌంట్‌బుక్ పంపిణీ చేసినట్లు స్థానిక సర్పంచ్ మాలిపటేల్ రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులకుపాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వతోముఖాభివృద్ధికి కృషిచేద్దాం



నవ తెలంగాణ- ఊట్కూర్

విద్యార్థుల సర్వతో ముఖఅభివృద్ధికి కల్సి కృషి చేద్దామని నిలగుర్తి సర్పంచ్ యశోదమ్మ అన్నారు శనివారం మండలపరిధిలోని నిడుగుర్తి ఎంపీయూపీఎస్ పాఠశాలలో ప్రతి మూడో శనివారం నిర్వహిస్తున్న పేరెంట్ టీచర్స్ మీటింగ్‌కు విద్యార్థుల తల్లిదండ్రులకు ఉద్దేశించి సర్పంచ్ యశోదమ్మ మాట్లాడుతూ.. విద్యార్థులు, ఉపాధ్యాయులు తలిదండ్రుల మధ్య సరైన సంబంధాలు ఉన్నప్పుడే విద్యార్థులలో ఆశించిన సామర్థ్యాలు సాధించగలమని పాఠశాలకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు రెండు కళ్ల లాంటివారని అన్నారు. అనంతరం ఎంపీటీసీ రాఘవరెడ్డి మాట్లాడుతూ.. మనఊరు -మన బడి ద్వారా మనపాఠశాలలో అన్నిరకాల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తద్వారా కార్పొరేట్‌స్థాయి పూర్తి హంగులతో మన పాఠశాలలు రూపుది ద్దుకుంటున్నది అందులో భాగంగా మన బడిమొదటి దశలోనే ఎంపిక కావడం మన గ్రామానికి శుభసూచకమన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయు లు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తల్లిదండ్రుల సలహాలు సూచనలు తప్పకుండా పాటించి మన విద్యార్థులు అన్నిరకాలుగా సంపూర్ణ అభివృద్ధికి తమ శక్తిమేర కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, సర్పంచ్ యశోదమ్మ, ఎంపీటీసీ వీర రాఘవరెడ్డి, చైర్మన్లు నర్సింహులు, మక్బూల్‌ఖాన్ ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ ప్యాడ్ల పంపిణీ

నవతెలంగాణ -ధరూరు

ప్రతిఒక్కరూ బాగా కష్టపడి చదివి ప్రభుత్వ కొలువులు సాధించి తల్లిదండ్రులకు, తమ గ్రామాలకు మంచిపేరు తీసుకురావాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జంబురామన్ గౌడ ఆకాంక్షించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో దాత(అభ్యర్థి) ఇసాక్ ఆధ్వర్యంలో అభ్యర్థులకు 25 స్టడీ ప్యాడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి రామాంజనేయులు, సిబ్బంది శ్రీకాంత్, గోపాల్ పాల్గొన్నారు.

## సేవరత్న అవార్డు అందజేత

### - జెడ్పీ చైర్పర్సన్ సరితా తిరుపతయ్య

నవ తెలంగాణ- గట్టు

జిల్లాలోని విశిష్ట నోబల్ హైస్కూల్‌లో హైదరాబాద్‌కు చెందిన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం చరఖా మహోత్సవం నిర్వహించారు. గురువందనం కార్యక్రమంలో బాగంగా జోగులాంబ గద్వాల జిల్లాలోని 12 మండలాల నుంచి విశిష్ట సేవలు అందించిన తమ ఉపాధ్యాయ జంటకు సేవరత్న అవార్డుతో సత్కరించారు. గట్టు మండలం బోయలగూడెం ఎంపీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న రజియా బేగం తన భర్త , గద్వాల్ ప్రాక్టీసింగ్ హైస్కూల్లో తెలుగు ఉపాధ్యాయులుగా నిర్వహిస్తున్న రహమత్‌కు ఇద్దరికీ గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, జెడ్పీ చైర్పర్సన్ సరిత తిరుపతయ్య, సేవరత్న అవార్డుతో సత్కరించారు కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠన్ ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జిల్లా అధ్యక్షులు రాజు సాగర్, నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం పాల్వా లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కొండాపురం ప్రతాప్ పాల్గొన్నారు.

## లింగంబావిని మున్సిపల్ చైర్మన్ పరిశీలన

నవతెలంగాణ- ధరూర్

గద్వాల పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని 31వ వార్డులోని రాజుల కాలం నాటి పురాతన లింగంబావిని శనివారం మున్సిపల్ చైర్మన్ బీయస్.కేశవ్ పరిశీలించారు. త్వరలో జరగబోయే గద్వాల పెద్ద జాతర సందర్భగా లింగంబావి చుట్టూ పక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి వివిధ రకాల పూల మొక్కలను రంగు రంగులతో నూతనంగా ముస్తాబు చేయాలనీ మున్సిపల్ అధికారులకు చైర్మన్ కేశవ్ ఆదేశించారు.కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు,టీ.శ్రీను నరహరి గౌడ్ నాగరాజు కృష్ణ మహేష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోటేష్ నాగులుయాదవ్ బొట్టు సుధాకర్ రిజ్వాన్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ సభకు సంపూర్ణ మద్దతు

**కందనూలు:** కాంగ్రెస్ తలపెట్టిన దళిత గిరిజన ఆత్మగౌరవ సభకు వంచిత్ బహు జన అఘాడి పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని వంచిత్ బహుజన అఘాడి రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ బండి విజయ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో దళితు లు, గిరిజను లు ఆత్మగౌరవం తిరిగి దక్కించుకోవాలని అందుకు వంచిత్ బహుజన అఘా డి పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

# పేటలో భద్రత ఏర్పాట్లను డీఐజీ పరిశీలన



నవతెలంగాణ -నారాయణపేట టౌన్

ఐటీ మరియు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఈనెల 24న పేట జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడానికి వస్తున్న సందర్భంగా జోగులాంబ జోన్- డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ ముందస్తు బందోబస్తు ఏర్పాట్లను పేటలో పరిశీలించారు. పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్ల ను చేయాలని బాధ్యతగా విధులు నిర్వహించాలని పోలీసు అధికారులకు సూచించారు. నారాయణపేట ఎస్పీ కార్యాలయం లో డీఐజీకి ఎస్పీఎన్ వెంకటేశ్వర్లు అధికారులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా సాయు ధదళ పోలీసుల చేత గౌరవ వందనం స్వీకరించారు. కాన్ఫరెన్స్‌హాలులో పోలీస్ అధికారులతో వీఐపీ బందోబస్తుకు సంబంధించి సమీక్షసమావేశాన్ని నిర్వహించారు. ఇతర జిల్లాల నుంచి పోలీసులుబందోబస్తుకు రావడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి అవంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టబందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీసులు తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వహించాలని సూచించారు. వీఐపీ ప్రోగ్రాంకు సంబంధించి రోడ్ మ్యాప్ ఆధారంగా ఎలిప్యాడ్, బీఆర్ఎస్ ఆఫీస్, కలెక్టర్, ఎస్పీ కార్యాలయం స్థలాల ను, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్, నూతన సఖి సెంటర్, కొండారెడ్డిపల్లిచెరువు, మీటింగ్‌ప్లేస్, సీనియర్‌సిటిజన్ పార్క్‌స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, సీఐలు రవిబాబు, శ్రీకాంత్‌రెడ్డి, సీతయ్య, జనార్దన్, ఆర్ఐలు రాఘవరావు, కృష్ణయ్య విజయకుమార్, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే



నవతెలంగాణ - ధరూరు

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గిరిజన కార్పొరేషన్ ద్వారా కేటీ దొడ్డి మండలంలోని వివిధ గ్రామాలకి చెందిన 22 మంది ఎస్టీ లబ్దిదారులకు స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రొసీడింగ్‌ను అందజేశారు. 2020-2021 సంవత్సరానికి ఎస్టీ కార్పొరేషన్ ద్వారా లబ్ధిపొందిన వారి వివరాలు..ఎం లక్ష్మీబాయి గువ్వలదిన్నె యూనిట్ విలువ రూ. 2 లక్షలు, కిరాణం షాపు ఎరుకల చిన్న నర్సింహులు పాతపాలెం యూనిట్ విలువ రూ. లక్ష 50వేలు, ఎద్దుల బండి, ఎరుకల సీలన్న పాతపాలెం యూనిట్ విలువ రూ.లక్ష 55వేలు వ్యవసాయ బర్రెలు, పాండు పాతపాలెం యూనిట్ విలువ రూ. లక్ష 55వేలు, వ్యవసాయ బర్రెలు, ఎరుకల వెంకటేష్ పాతపాలెం యూనిట్ విలువ రూ. లక్ష 40వేలు గొర్రెలు, ఎరుకల జమ్ములమ్మ పాతపాలెం యూనిట్ విలువ రూ. 2లక్షలు కిరాణ షాపు, 2021-2022 సంవత్సరానికి ఎస్టీ కార్పొరేషన్ ద్వారా లబ్ధిపొందిన వారి వివరాలు. యూనిట్ విలువ లక్ష 50వేలు ఎద్దుల బండి, హనుమంతు నాయక్ జిష్ట నాయక్, ఉమిత్యాల గ్రామం యూనిట్ విలువ లక్ష 40వేలు, గొర్రెలు, లక్ష్మి , గువ్వలదిన్నె యూనిట్ విలువ రూ. 2లక్షలు కిరాణ షాపుఎరుకలి రంగమ్మ గువ్వలదిన్నెలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతనే సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతు న్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫోరం అధ్యక్షుడు విజయ్, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మండలం పార్టీ అధ్యక్షుడు ఉరుకుంద, మండలం రైతు బంధు సమితి అధ్యక్షుడు హనుమంతు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి తిమ్మప్ప, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చక్రధర్ రావు, వెంకన్న గౌడ్, వెంకటేష్ గౌడ్, కృష్ణ, ఆంజనేయులు, నర్సింహులు, శ్రీనివాస్ రెడ్డి, కురుమన్న, ఆంజనేయులు, పాండు నాయక్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్స్ భగవంతు, సురేష్ నాయక్, అధికారులు నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ' అలంపూర్ అభివృద్ధికి సహకరించాలి '



నవ తెలంగాణ-అలంపూర్

అలంపూర్ పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్‌చైర్‌పర్సన్ మనోరమవెంకటేష్ స్వచ్ఛభారత్ మిషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ కెపాసిటీ బిల్డింగ్ నిపుణులు ఫణికృష్ణను కోరారు. శనివారం ఫణికృష్ణ జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర, పాపనాసిశ్వర ఆలయాలను దర్శించుకున్నారు. అనంతరం అలంపూర్ పట్టణంలో పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. అలంపూర్ సుందరీకరణ, రింగ్‌రోడ్డు, మినిట్యాంక్‌బండ్ అభివృద్ధి వంటి అభివృద్ధి పనులను నిర్వహించడంతో పర్యటక కేంద్రంగా పురోగతి సాధిస్తుందని స్వచ్ఛభారత్ నిపుణులు ఫణికృష్ణకు వివరించారు. ఇందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణసూరి, కమిషనర్ నిత్యానంద్, సాయి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటరామయ్యశెట్టి, వివేకానంద యూత్ అధ్యక్షుడు సంజీవనాయుడు, సురేష్, రమేష్ పాల్గొన్నారు.

# మెరుగైన విద్య అందించాలి : తురక నర్సింహ



నవ తెలంగాణ- కందనూలు

అణగారిన విముక్త సంచార జాతుల పిల్లలకు మెరుగైన విద్యా ప్రమాణాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించాల్సి ఉంటుందని విముక్త సంచార జాతుల కేంద్ర సంరక్షణ దక్షిణ భారతదేశ సభ్యుడు తురక నర్సింహా సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ మోతిలాల్ తో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో విముక్త సంచార జాతుల ప్రజలు ఎంతమంది ఉన్నారు, ఏ ఏ జాతులు తెగల వారు ఉన్నారు, వారి ఆర్థిక సామాజిక పరిస్థితులు ఎలా ఉన్నాయి, వారికి ప్రభుత్వం ద్వారా ఇచ్చిన అసైన్డ్ భూములు ఎంత అవి ప్రస్తుతం ఎక్కడ ఉన్నాయి, ఎంత మంది కబ్జాలో ఉన్నారు అనే పూర్తి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను అదేశించారు. సంచార జాతుల జీవన పరిస్థితులపై ఒక నివేదిక రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. ఈ కులాల అభివృద్ధికి ఏం చర్యలు తీసుకోవాలో కేంద్రానికి నివేదిస్తామన్నారు. సంచార జాతుల కళాకారుల అభివృద్ధికి వివిధ పార్టీల నాయకుల సలహాలు ఇచ్చి వీరి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఉపాధ్యాయులతో ఆయన గణితం, ఫిజికల్ సైన్స్, బయో సైన్స్, సోషల్ సబ్జెక్టులపై ఇంట్రాక్ట్ అవుతూ జాతీయ విద్యా విధానంలో మార్పులు చేర్పులకు సబ్జెక్టుల వారిగా సలహాలు సూచనలు అందించాలని కోరారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామేశ్వర్ రావు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, జిసిసి మేనేజర్ సంతోష్, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, డీఈఓ గోవిందరాజులు, డీపీఓ కృష్ణ, డీఎంహెచ్వో సుధాకర్ లాల్,డీపీఆర్ఓ సీతారాం, ఏసీ రాజశేఖర్ రావు, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాగరాజ్, సెక్టోరియల్ అధికారులు సూర్యచైతన్య, బరపట్టి వెంకటయ్య, సతీష్ కుమార్, మండల విద్యాధికారులు, కేజీబీవీల ప్రత్యేక అధికారులు, వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్సే పేదలకు అన్నం పెట్టింది : నాగం

నవ తెలంగాణ - బిజినేపల్లి

దేశంలోని నిరుపేదలకు పట్టెడన్నం పెట్టి ఆదుకున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీయే అని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగం జనార్దన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఈ నెల 22న నిర్వహించే దళిత గిరిజన ఆత్మగౌరవ మహాసభ ఏర్పాట్లు శనివారం పరిశీలించి మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీ హెూదాలో ప్రజాస్వామిక బద్ధంగా ప్రజల పక్షాన అధికార పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అడుగుతే బీఆర్ఎస్ గుండాలు దౌర్జన్యంగా అప్రజాస్వామికంగా భౌతిక దాడులకు పాల్పడడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ గుండాలను వెంటనే అరెస్టు చేసి వారిపై అత్యాయత్నం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన దళిత గిరిజన ఆత్మగౌరవ మహాసభకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాగం శశిధర్ రెడ్డి, అర్థం రవి, పాండు, మండలాధ్యక్షుడు కూచుకుల్ల సుహసన్ రెడ్డి, ఉపసర్పంచులు మిద్దె రాములు, పులిదండరాగేష్, ఎంపిటిసి సభ్యులు ఆంజనేయులు, మిద్దె మల్లేష్, మండల నాయకులు గంగనమోని కురుమయ్య, బాల్రాజ్, వేణుగోపాల్ ,మ్యాతరి సత్యం, వాల్యా నాయక్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణారెడ్డి, వెంకటేష్ గౌడ్, పాషా, కృష్ణారెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, పాల్గొన్నారు.

## లక్ష్యం మేరకు కంటి పరీక్షలు నిర్వహించాలి

- కలెక్టర్ పి. ఉదయ్ కుమార్



నవతెలంగాణ - కందనూలు

కంటివేలుగు కార్యక్రమంలో రోజు నిర్దేశించిన లక్ష్యం మేరకు కంటి పరీక్షలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్రంలో జరుగుచున్న కంటివేలుగు కార్యక్రమం పై జిల్లా కలెక్టర్లు, వైద్య అధికారులతో సమీక్ష నిర్వహించారు. కంటి పరీక్షల వైద్య శిబిరాలు సజావుగా కొనసాగేవిధంగా చూసుకోవాలని, ఏమైనా సమస్యలు వస్తే వెంటనే పరిష్కరించుకోవాలన్నారు. వైద్య శిబిరాల నిర్వహణ పై జిల్లాస్థాయి క్వాలిటీ కంట్రోల్ బోర్డులు ఎప్పటికప్పుడు లోపాలను ఎత్తిచూపి సరిదిద్దుకునే విధంగా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో శుక్రవారం వరకు 50 బృందాలు 6482 మందిని కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో 1930 మందికి దగ్గరి చూపు కంటి అద్దాలు అవసరమని గుర్తించి వెంటనే అందజేయడం జరిగిందన్నారు. 1380 మందికి దగ్గరి, దూరపు చూపు అద్దాలు అద్దాలు అవసరం కాగా వాటిని ఆన్లైన్ లో నమోదు చేసి డేటా పంపించడం జరిగిందన్నారు. ఆన్లైన్ డేటా నమోదు ఎప్పటికప్పుడు పూర్తి చేయా లని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ప్రిన్సి పల్ సెక్రటరీ రీజ్వీ, హెల్త్ కమిషనర్ శ్వేతా మహంతి, అదనపు కలెక్టర్ మను చౌదరి, జిల్లా వైద్య అధికారి సుధాకర్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికోసం తనవంతు సహాయం

- వీజేఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి

నవతెలంగాణ- నర్వ

నియోజకవర్గంలో విద్యార్థులకు విద్యను అందించడంతోపాటు విద్యాభివృద్ధికోసం ఎల్లప్పుడు ముందుండి తనవంతు సహాయాన్ని అందిస్తానని వీజేఆర్ ఫౌండేషన్ అధినేత, బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు వర్కటంజగన్నాథ్ అన్నారు. విద్యాశాఖ మార్పునకు అనుగుణంగా పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు 11పేపర్లకుగాను ఆరు పేపర్లకు కుదించడం జరిగింది. వాటికి అనుగుణంగానే ప్రముఖ విద్యా నిపుణుల చేత పేద విద్యార్థుల విద్యాభివృద్ధి నీ దృష్టిలో ఉంచుకొని స్టడీ మెటీరియల్ బుక్స్ తయారు చేయించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు కేసీ నర్సింహులు, బ్రహ్మయ్య, గోవర్ధన్, బొజ్జన్న, ప్రధానోపాధ్యాయులు రాజేష్ కుమార్, ఉపాధ్యాయులు చెన్నయ్య, గోవిందు, రమాదేవి పాల్గొన్నారు.



## రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి



నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

కక్షిదారులు రాజీమార్గంలోనే కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 11న జిల్లా కోర్టు ప్రాంగణంలో జరిగే మొదటి జాతీయ కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం పోలీస్ అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. మొదటి జాతీయా లోక్ అదాలత్‌కు అత్యధికంగా కేసులు పరిష్కారమయ్యే దిశగా చర్యలు తీసుకో వాలని పోలీసులను ఆదేశించారు. రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులతో పాటు ఎక్సైజ్‌కేసులు పరిష్కరించేందుకు కక్షిదారులకు అవగాహన కల్పించాల న్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి




నవతెలంగాణ -ధరూరు

74 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్‌వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశంలో ఈ నెల 26న స్థానిక పోలీస్‌పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే 74వ భారత గణతంత్రదినోత్సవ వేడుకల ఏర్పాట్లపై వివిధశాఖల జిల్లాస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు బాధ్యతాయుతంగా కృషిచేయాలన్నారు. వేడుకలలో అధికారులకు కేటాయించిన విధులు పక్కాగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పెరేడ్ మైదానంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేయనున్నారని తెలిపారు. ఆయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల నుంచివచ్చే విద్యార్థులకు స్నాక్స్, వాటర్ బాటిల్స్ ఇవ్వాలన్నారు. పోలీస్ పెరేడ్ మైదానంలో షామియానా, కుర్చీలు, బారికేడింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించాలని తాసిల్దార్, ఆర్డీవోకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపుకలెక్టర్ అపూర్వచౌహాన్, జెడ్పీ సీఈవో విజయ నాయక్, డీఆర్డీఏ ఉమాదేవి,ఆర్డీవో రాములు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పురందాసుల ఆరాధన ఉత్సవాలు

నవతెలంగాణ -నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని పళ్ళ వీధి పరిమళాపురంలో వెలసిన రాఘవేంద్ర స్వామి ఆలయంలో శనివారం పురం దాసుల ఆరాధన ఉత్సవాలను ఘనంగా అర్చకులు నరసింహ స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వినాయక, అనంతసేన, ఆంజనేయస్వామి ఆలయాలలో భజనలతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర సేవా సమితి సభ్యులు విద్వాన్ ముంబై హరీష చారి, విద్వాన్ ప్రహ్లాద నరసింహ, ప్రకాష్, ప్రసాద్, రాఘవేంద్రరావు, సీతారాం దీక్షిత్ ధరణి దీక్షిత్, అనంతరావు, మంజునాథ్ జోషి, రఘునాథ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## మేకల సుధాకర్ రెడ్డికి నివాళి

నవ తెలంగాణ- ధరూరు

మండలంలోని పరిధిలోని భీంపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ మేకల సుధాకర్ రెడ్డి ఆనారోగ్యంతో మృతి చెందారు ఈ విషయం తెలిసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగినది. ఎమ్మెల్యే గారి వెంట వైస్ ఎంపిపి సుదర్శన్ రెడ్డి, పార్టీ నాయకులు రమేష్ నాయుడు, జాకీర్, రాజారెడ్డి, వెంకటేష్, భగీరథ వంశీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీ బిడ్డ మెయిన్స్‌కు అర్హత

నవ తెలంగాణ - బిజినేపల్లి

మండల కేంద్రంలో గుడ్ల నర్వ గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ పనులు చేసుకునే అతినారపు సంజీవ, పార్వతమ్మల బిడ్డ అతినారపు ప్రవీణ్ గ్రూప్స్ ప్రిలిమ్స్ లో ప్రతిభ కనబర్చి మెయిన్స్ అర్హత సాధించాడు. గ్రూప్-1 నియామక పరీక్షలో భాగంగా నిర్వహించిన ప్రిలిమ్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మెయిన్స్ కు అర్హత సాధించాడు. గ్రూప్-1 క్యాడర్ ఉద్యోగ నియామక పరీక్షలో అర్హత సాధించడం పలువురి స్ఫూర్తిదాయకమని అధ్యాపకులు మాజీ సర్పంచ్ మల్లికార్జున నాయక్ అభినందించారు. ఈ విషయం తెలిసిన గ్రామ ప్రజలు ఆ కుటుంబానికి అభినందనలు తెలిపారు.

## నేడు దళిత గిరిజన ఆత్మగౌర సభ



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి లో నేడు జరిగే దళిత గిరిజన ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరికి పిలుపునిస్తున్నామని అచ్చంపేట మాజీ సర్పంచ్, కాంగ్రేసు పార్టీ సీనియర్ నాయకులు పిల్లి హరిశ్చంద్ర అన్నారు. శనివారం అచ్చంపేట పట్టణంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన తర్వాత సీఎం కేసీఆర్ ప్రతి నిరుపేద దళితులకు మూడు ఎకరాల భూమి, డబల్ బెడ్ రూమ్‌లు ఇస్తానని దళితులను మోసం చేసారని అన్నారు. అలాగే ఎస్టీలను మోసం చేసి ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కేసీఆర్‌కు తగిన గుణపాఠం చెప్పే విధంగా నేడు జరిగే సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు అంతా హజరౌతున్నట్టు తెలిపారు. దళిత, గిరిజన ఆత్మగౌరవ సభను ప్రతి ఒక్కరు విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట వర్కింగ్ ప్రసిడెంట్ బుచ్చి రాములు, మల్లేష్, ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, జిల్లా కాంగ్రెస్ నాయకులు కాశన్న యాదవ్, అమ్రాబాద్ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజగోపాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భరత్ కుమార్, అధ్యక్షులు ముత్యాల్, ఐఎన్టియుసి అచ్చంపేట మండల ప్రధాన కార్యదర్శి అమీర్ తదితరులు పాల్గొన్నారు.